




RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :110 గురువారం ఆగస్ట్ 13, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5




## మాజీ రాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ
# ఆవిష్కరించిన మోదీ

'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్' పుస్తకావిష్కరణ



న్యూఢిల్లీ, ఆగస్టు 12
భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. పేజి 2లో ▶

- సుదీర్ఘ అనుబంధం: కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ప్రధాని.
- విలువైన మార్గదర్శకత్వం: రాష్ట్రపతిగా కోవింద్ ఇచ్చిన మార్గదర్శకత్వం ఎంతో విలువైనది.
- ఒకే దేశం-ఒకే ఎన్నిక: ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో కోవింద్ గొప్ప కృషి: మోదీ.
- యువతకు సందేశం: యువత ఆయన జీవిత అనుభవాల నుండి నేర్చుకోవాలి.
- చిరస్మరణీయ వారసత్వం: ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యానికి చిరస్మరణీయ వారసత్వం.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు



2లో

## పార్లమెంట్‌లో
# చర్చకు సిద్ధం..

ప్రతి ప్రశ్నకూ సమాధానం చెబుతా : అమిత్ షా



2లో

## సభకు రానివాళ్లు ఎమ్మెల్యేలుగా ఎందుకు?
: స్పీకర్ అయ్యన్న



- సభకు రానివాళ్లు ఎమ్మెల్యేలుగా ఎందుకు?: అయ్యన్న
- వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరు కావడం లేదు
- సభకు రాని వారికి జీతాలు ఎందుకు?
- 6 నెలలు సభకు రాకుంటే అనర్హత వేటుపై చర్చ
- దొంగ సంతకాలను అరికట్టేందుకు ఫేస్ రికగ్నిషన్
- హాజరుకాని ఎమ్మెల్యేలకు వేతనాలపై చట్టం రావాలి
- ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపుపై త్వరలో నిర్ణయం
- ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేలు సభలో చర్చించాలి

అమరావతి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అసెంబ్లీ ప్రాంగణంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటు ఎవరైనా పాల్గొనవచ్చున్నారు. పేజి 2లో ▶

## సిఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్
# సి.రాజేష్ పుష్కర్ భేటీ

ఆర్మీరిక్రూట్‌మెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలని వినతి




అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. 2లో

# సాంకేతిక సమస్య..

నీట్ పీజీ అభ్యర్థులకు తప్పుడు మెసేజ్




2లో

# బీసీ మహిళలకు ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకానికి ప్రభుత్వం శ్రీకారం
నేడు ఆగస్టు 13 గురువారం సచివాలయంలో బీసీ మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్

2లో



# కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్లు ఎక్కడివో చెప్పాలి: మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్: నగరంలో భూ కేటాయింపుల వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. భూ కేటాయింపులపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ.90 లక్షలకే కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరా కోటిన్నర లెక్కన కేటాయించినట్లు స్పష్టం చేశారు. పేజి 2లో ▶

- రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడివి?: మంత్రి శ్రీధర్‌బాబు
- గతంలో ఎకరా రూ.90 లక్షలకే కేటాయింపు
- తమ ప్రభుత్వం ఎకరాకు రూ.1.50 కోట్లు చొప్పున కేటాయింపు
- 5 ఎకరాల భూమికి రూ.7.5 కోట్లు మాత్రమే
- అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దు
- హిల్ట్ పాలసీతో హైదరాబాద్‌కు ప్రయోజనం
- పారిశ్రామికవేత్తలను భయపెట్టడం సరికాదు
- తెలంగాణ నీటి వాటాలపై రాజీ లేదు

# ఎస్టీ కార్పొరేషన్ నిధులు పక్కదారి..



2లో

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం ఆగస్ట్ 13, 2026

# సంపాదకీయం

## మోదీ ఘటనా ఘటన సమర్థత ఏమైంది?

జూలై 20న దేశ రాజధానిలో విద్యార్థులపై పోలీసులు రకరకాల ఆయుధాలతో జరిపిన దాడులు సృష్టించిన గాయాల నుంచి చాలా మంది కోలుకునే ఉంటారు. అయితే అప్పటి నుంచీ పార్లమెంటు సమావేశాలు మాత్రం దాదాపు స్తంభించిపోయాయి. విద్యార్థులపై పోలీసు దాడులకు ఆదేశాలు ఎవరు జారీ చేశారో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా వచ్చి చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేయడంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ వర్షాకాల సమావేశాల్లో సజావుగా జరగడమే లేదు.

ఒకవైపు దేశ రాజధానిలో గత కొద్ది రోజులుగా ఎడతెరపి లేని వర్షాలు ప్రజాజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తుండగా మరో వైపు పార్లమెంటులో నినాదాలు రాజకీయ వాతావరణాన్ని స్తంభింపచేస్తున్నాయి. 'పేపర్ చోర్, గద్దీ ఛోడ్' అని నిన్నటివరకూ నినదించిన ప్రతిపక్షాలు ఇప్పుడు 'అమిత్ షా జవాబ్ దో, చందాచోర్, గద్దీ ఛోడ్' అని అని నినాదాలు చేస్తున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే అధికార పార్టీ సభ్యులు కూడా మంగళవారం మకరద్వారం వద్ద ప్రతిపక్షాలను నిలదీస్తూ 'రాహుల్ గాంధీ జవాబ్ దో..' అని నినాదాలు చేశారు. ఇండియా కూటమి భాగస్వామి జార్ఖండ్ ముక్తి మోర్చా అధికారంలో ఉన్న జార్ఖండ్‌లో విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జితో అధికార పార్టీ సభ్యులకు అవకాశం లభించింది. నినాదాలు చేస్తున్న పాలక, ప్రతిపక్ష సభ్యుల మధ్య పార్లమెంటు భద్రతా సిబ్బంది గోడలా నిలుచోవలసి వచ్చింది. ఈ రణగొణ ధ్వనుల మధ్య కాక్రోచ్ జనతా పార్టీకి సంబంధించిన వార్తలు కూడా కొట్టుకుపోయినట్లు కనిపిస్తోంది.

వర్షాకాల సమావేశాల్లో ఏవో అద్భుతాలు జరుగుతాయనుకున్నవారు, మోదీ సర్కార్ అనుకున్న విధంగా డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఎఫ్‌సీఆర్ఐ బిల్లు, వికసిత్ భారత్ శిక్షా అనుసంధాన్ బిల్లు మొదలైన వాటిని ఆమోదం పొందేలా చేయగలుగుతుందని భావించినవారు ఇప్పుడు నిరాశ చెందే ఉంటారు. ఈ బిల్లులను ఆమోదింపచేసేందుకు నరేంద్రమోదీ టీమ్ రంగం సిద్ధం చేసింది. బెంగాల్‌లో విజయం తర్వాత రెచ్చిపోయిన ఉత్సాహంతో తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20 మంది ఎంపీలను చీల్చి ఒక అనామక పార్టీలో చేరేలా చేశారు. ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన ఎంపీలను తమ వైపుకు లాగారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులను బీజేపీ వైపునకు తిప్పుకున్నారు. తమిళనాడులో విజయ్ పార్టీకి కాంగ్రెస్ మద్దతునిచ్చిన తర్వాత ఇండియా కూటమినుంచి వైదొలగిన డీఎంకేతో బేరసారాలు ఆడారు. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీతో కూడా మంతనాలు జరిపారు. ఏ పార్టీనైనా ఎప్పుడైనా చీల్చగల, ఎవరినైనా దెబ్బతీయగల నరేంద్రమోదీ ఏదైనా సాధించగలరని ఆయన మద్దతుదారులు ఉప్పొంగిపోయారు. మోదీకి దాసోహమై, ఆయన చర్యలకు భయభ్రాంతులై ఉన్న అనేక రాజకీయ పార్టీలు ఈ దేశంలో ఇక ఆయనకు తిరుగులేదని, ఆయన అడుగుజాడలను అనుసరించడం మినహా చేయగలిగేదేమీ లేదనే నిర్ధారణకు వచ్చారు.

నిజానికి గత రెండేళ్ల నుంచీ అంతర్జాతీయంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చర్యలు విదేశీ విధానం విషయంలో మోదీని ఆత్మరక్షణలో పడవేస్తున్నాయి. గత రెండు నెలలుగా దేశ వ్యవహారాలలో సంభవించిన అనేక పరిణామాలు ఆయన కల్పించిన భయోపేత వాతావరణాన్ని తుత్తునియలు చేశాయి. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం, విద్యార్థుల ఆందోళన, పిల్లలు మోదీని అవహేళన చేయడం, ఆయన ప్రతి చర్యనూ ప్రశ్నించడం మోదీ అజేయశక్తిని మొట్టమొదటసారి దెబ్బతీసింది. ఈ ఆందోళన ఫలితంగా కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి రావడం దేన్నైనా లెక్కచేయని తత్వాన్ని మార్చుకునేలా చేసింది. ఢిల్లీలో విద్యార్థుల నిరసన దేశ వ్యాప్తంగా అనేక నగరాల్లో ప్రకంపనలు సృష్టించడంతో బీజేపీ, సంఘ్‌ను పునరాలోచనలో పడేలా చేశాయనడంలో సందేహం లేదు. రైతు ఉద్యమం మాదిరే ఈ ఉద్యమాన్ని కూడా అణిచివేస్తే సద్దుమణిగి పోతుందనుకున్నవారు కింకర్తవ్య విమూఢులయ్యారు. పరాన్న జీవులు, బొద్దింకలు అని విమర్శించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి విద్యార్థుల కేసులు వినడం ప్రారంభించారు. తొలుత అతుల్ లిమాయే వంటి ఆర్ఎస్ఎస్ నేతలు విద్యార్థుల ఆందోళనను దేశద్రోహం క్రింద అభివర్ణించినా ఆ తర్వాత మోహన్ భాగవత్ ఆలస్యంగానైనా స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని సరిగా అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు. 'పక్షులకు కూడా పొడిచే హక్కు ఉంది' అని ఆయన తాజాగా ప్రకటించారు. 'మనం వారి మాట వినాలి. వారితో మనం మాట్లాడలేకపోయాం. అందుకే వారు నిరసన తెలిపారు.' అని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా యువతను మెప్పించే విధంగా ఇన్‌స్టాగ్రామ్‌లు, రీల్స్ చేయడం మొదలుపెట్టారు. మంత్రులు సైతం విద్యార్థుల పరిభాషలో డెలులూ, ఫోమో అంటూ మాట్లాడసాగారు. ఈ నెల 8న ఢిల్లీ ఐఐటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న ప్రధానమంత్రి ఆలోచన లేకుండా తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించాలని, నిజమైన పరిష్కారాల కోసం ధైర్యం ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చేసింది అదే కదా! వారే కనుక ప్రశ్నించే ధైర్యం చేయకపోతే ప్రశ్న పత్రాల లీక్‌పై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెట్టేందుకు ఆగమేఘాలపై బిల్లును ప్రవేశపెట్టేవారే కాదు. ఈ నెలరోజుల సమావేశాల్లో పార్లమెంటులో చెప్పుకోదగినదేమైనా ఉన్నదంటే ఈ బిల్లు ఆమోదం పొందడం మాత్రమే.

మన సనాతన ధర్మంలో ప్రశ్నకు అత్యంత విలువైన స్థానం ఉన్నదని బీజేపీ సిద్ధాంతకర్తలకు వేరే చెప్పనక్కర్లేదు. భగవద్గీత, ఉపనిషత్తులు ప్రశ్నకు ప్రాధాన్యమిచ్చాయి. సత్యాన్ని అన్వేషించే క్రమంలో ప్రశ్నించే స్వేచ్ఛకు, అన్వేషణకు ఇచ్చిన విలువ మన సంస్కృతిలో మరి దేనికీ లేదు. తాము తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, అనైతిక పనులు, తాము కుప్పకూల్చిన వ్యవస్థలు, అవినీతి కార్యకలాపాలను ప్రశ్నించాలంటే భయపడే పరిస్థితి ఇంతకాలం ఎదురయింది. అయితే ఇప్పుడు ఆ పరిస్థితిలో కొద్దిగా మార్పు వస్తున్నట్లు కనపడుతోంది.

విద్యార్థుల ఆందోళన సద్దుమణిగిందో, లేక కొత్త ప్రాంతాల్లో తలెత్తుతుందో, లేక ఇతరేతర శక్తులకు ప్రోత్సాహం కల్పిస్తుందో చెప్పలేము కాని మోదీ విజృంభణ వల్ల దెబ్బతిన్న ప్రతిపక్షాలకు మాత్రం ఎక్కడలేని ఉత్సాహాన్ని కల్పించింది. పశ్చిమబెంగాల్‌లో బీజేపీ ఘన విజయం, ఇండియా కూటమి పార్టీల్లో చీలిక, విభేదాల వల్ల దిక్కుతోచని స్థితిలో ఉన్న ప్రతిపక్షాలు ఊపిరి పీల్చుకునేందుకు అవకాశం కల్పించింది. ప్రయాగ్‌రాజ్‌లో రాహుల్‌గాంధీ నిర్వహించిన 'ఛాత్రోంకి ఘూంజ్'కు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరు కావడం కీలక పరిణామంగా భావించవచ్చు.

**ఎడిటర్ చైతన్య**

## సిఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్

# సి.రాజేష్ పుష్కర్ భేటీ

మొదటి పేజీ తరువాయి

అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని
లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సభకు రానివాళ్లు ఎమ్మెల్యేలుగా ఎందుకు?

మొదటి పేజీ తరువాయి

సాయంత్రం పూట ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమ ఘట్టాలను ప్రదర్శిస్తామన్నారు.

వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరు కావడం లేదని.. అలాంటి వారికి జీతాలు ఎందుకు ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ఎమ్మెల్యేలు శాసనసభకు హాజరుకాకపోవడమేంటన్నారు. సభకు రాని వారికి వేతనాలు ఇవ్వకూడదని.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరిగి చట్టం తీసుకురావాలని అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు.

"సభకు రానివాళ్లు ఎమ్మెల్యేలుగా ఎందుకున్నారు?కొందరు సభ్యుల దొంగ సంతకాలను అరికట్టేందుకే ఫేస్ రికగ్నిషన్ పెట్టాం. 6 నెలల పాటు సభకు రాకుంటే అనర్హత వేటు వేసే అంశం చర్చల స్థాయిలో ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో చూస్తున్నాం. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపుపై సాధారణ పరిపాలన శాఖతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం" అని అయ్యన్న తెలిపారు.

# వైసిపి హయాంలో గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు

మొదటి పేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం డీఎస్సీలో ఎటువంటి తప్పులూ చేయలేదని, అంతా పారదర్శకంగా జరిగిందని తెలిపారు. డీఎస్సీపై వైసీపీ శాసనమండలిలో లేవనెత్తితే దీటుగా సమాధానం చెబుదామన్నారు. ఈ అంశంపై చర్చించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని, ఆధారాలతో సహా నిరూపిద్దామని మంత్రులకు సూచించారు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. అగ్రెసీవ్‌గా ముందుకు వెళదామని, వైసీపీ నేతలను అసెంబ్లీకి రమ్మని సవాల్ చేయాలన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట డ్రామాలాడితే ప్రజలు నమ్మరని చెప్పుకొచ్చారు. రాని, అర్హత లేని ప్రతిపక్ష హోదాను ఎవరిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గతంలో వైసీపీ అధికారంలో ఉండగా.. 23 మంది ఉంటే నలుగురిని లాగేస్తే ప్రతిపక్షహోదా టీడీపీకి పోతుందని జగన్ చెప్పారని, ఇప్పుడు ఆ మాటలను మరిచిపోయారని మంత్రులు తెలిపారు. సోషల్ మీడియాలో ఆనాటి జగన్ మాటలు నేటికీ చక్కర్లు కొడుతున్నాయని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలపై శాసనమండలిలో దుమ్మురులుపుతామని మంత్రులు అన్నారు. ఈ సందర్భంగా సిట్ నివేదికను తెలుగులోకి అనువదించి మరీ మంత్రులకు సీఎంవో అధికారులు వివరించారు.

# ఎస్టీ కార్పొరేషన్ నిధులు పక్కదారి..

మొదటి పేజీ తరువాయి

సిద్దిపేటలో ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ౧×జజ× ఆధ్వర్యంలో జరిగిన గిరిజన పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు, సిద్దిపేట చాప్టర్ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉద్యోగాలు వెతుక్కునే స్థాయి నుంచి.. పది మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా గిరిజన యువతను మార్చాలనే గొప్ప లక్ష్యంతో 'టిక్కీ' పని చేస్తోందని ఆయన అభినందించారు. గిరిజన బిడ్డలు సబ్సిడీలను ఎలా అందుకోవాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ఎలా వినియోగించుకోవాలో టిక్కీ ప్రతినిధులు ఒక మార్గదర్శిగా ఉంటూ దిశానిర్దేశం చేస్తున్నారని కొనియాడారు.

**ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ...**

గిరిజన యువత వ్యాపార రంగంలో ఎదగడానికి ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ చాలా ముఖ్యం. కష్టపడితే ఎవరైనా విజయాలు సాధించవచ్చు. అని పేర్కొన్నారు నిజామాబాద్ జిల్లా గవర్నమెంట్ స్కూల్ లో చదివిన రమేష్ నాయక్ అనే గిరిజన బిడ్డ లండన్ లో 16 హోటళ్లు స్థాపించి గొప్ప వ్యాపారవేత్తగా ఎదిగాడనీ తెలిపారు బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీ ప్రైడ్ ద్వారా సహకారం అందుకున్న సురేష్ నాయక్ అనే మరో గిరిజన బిడ్డ హైదరాబాద్ లో హార్లిక్స్ బర్త్ డే కేకులు తయారుచేస్తూ పెద్ద కంపెనీలతో పోటీపడుతున్నాడు. ఇలాంటి స్ఫూర్తిదాయక కథల నుంచి యువత నేర్చుకోవాలి.ఒకప్పుడు కేసీఆర్ గారి నాయకత్వంలో గిరిజన అభివృద్ధి కోసం వందల కోట్ల సబ్సిడీలు ఇస్తూ యువతను పారిశ్రామికవేత్తలుగా తయారు చేశాం. అని గుర్తు చేశారు దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారి గిరిజన మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే. ఎన్నో గురుకులాలు నిర్మించి నాణ్యమైన విద్యను అందించాం.తెలంగాణ ఏర్పడ్డాక గిరిజనులకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచాం. అని దీనివల్ల ఎంతో మంది గిరిజన బిడ్డలు నేడు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారు.రాష్ట్రంలోని 3,300 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, గిరిజన బిడ్డలను సర్పంచులుగా చేసి వాళ్లకు రాజ్యాధికారాన్ని అందించాం. అని అన్నారు జనాభా ప్రాతిపదికన కేటాయించిన నిధులు ఆ సంవత్సరం ఖర్చు కాకపోతే, అవి ల్యాప్స్ కాకుండా మరుసటి ఏడాదికి క్యారీ ఫార్వర్డ్ అయ్యేలా ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని తెచ్చి పక్కాగా అమలు చేశాం. 6 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులను రైతులుగా మార్చాం. అని పేర్కొన్నారు కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు తీవ్ర ద్రోహం చేస్తోంది. మేనిఫెస్టోలో ఎన్నో చెప్పారు.. పదో తరగతి పాస్ అయితే రూ.10 వేలు, పీజీ చేస్తే రూ.2 లక్షలు అన్నారు.. కానీ ఏ ఒక్కటి అమలు కాలేదు.మొన్న అసెంబ్లీలో మేం ప్రశ్నిస్తే.. ఎస్టీ కార్పొరేషన్ కు రూ.2,730 కోట్లు కేటాయించామని ప్రభుత్వం చెప్పిందన్నారు కానీ ఖర్చు పెట్టింది కేవలం రూ.70 కోట్లు మాత్రమే. ఆ డబ్బులు కరెంట్ బిల్లులకు, ఫ్యాన్లకు, కార్లకు సరిపోయాయి. ఒక్క గిరిజన బిడ్డకు కూడా ఉపాధి కల్పించలేదు.ఎస్సీ, ఎస్టీ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. ఇవాళ లక్ష ఎకరాల అసైన్డ్ భూములను గుంజుకుని పేదలను రోడ్డున పడేశారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు లగచర్లలో భూములు ఇవ్వబోమని అడిగిన పాపానికి లంబాడీ బిడ్డలను జైల్లో పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు. గిరిజనుల భూములను లాక్కుని ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డికి, అల్లుడు సత్యకు కట్టబెట్టుకుంటున్నారనీ మండిపడ్డారు ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులు బడ్జెట్ లో పెడుతున్నారు కానీ, ఖర్చు మాత్రం సగం కూడా కావడం లేదు. యువతకు జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారు కానీ ఎక్కడా ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవు.యువతకు అన్యాయం జరుగుతున్న ఈ పరిస్థితుల్లో టిక్కీ (౧×జజ×) లాంటి సంస్థలు కేవలం సహకారం అందించడమే కాకుండా, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ఒక ప్రెజర్ గ్రూప్ గా కూడా పనిచేయాలనీ తెలిపారు పెండింగ్ లో ఉన్న సబ్సిడీలను రాబట్టడానికి కృషి చేయాలి. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షంగా మేం గిరిజనుల పక్షాన పోరాడుతాం. అని సిద్దిపేట జిల్లాలోని ఎస్టీ యువతీ యువకులు టిక్కీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. ఇందులో సభ్యులుగా చేరి, నైపుణ్యాలు పెంచుకుని గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు

# బీసీ మహిళలకు ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారికి స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు మహిళలు ఆర్థిక వృద్ధి సాధించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కుట్టు వృత్తిపై ఆసక్తి, నైపుణ్యం ఉన్న పేద, నిరుద్యోగ బీసీ మహిళలకు 100 శాతం ప్రభుత్వ సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్లను అందించే పథకాన్ని ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుంది.రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లను బీసీ మహిళలకు అందించనున్నారు. లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా పూర్తిగా ప్రభుత్వ సబ్సిడీతో కుట్టు మిషన్లను అందజేయడం ఈ పథకం ప్రత్యేకత. అని తెలిపారు ఆగస్టు 13, 2026 గురువారం మధ్యాహ్నం 12:00 గంటలకు హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని జీ-29లో ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు.కుట్టు వృత్తిపై నైపుణ్యం ఉన్న మహిళలకు ఆధునిక ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించడం ద్వారా ఇంటి వద్దనే స్వయం ఉపాధి పొందే అవకాశం కల్పించడంతో పాటు, వారి ఆదాయాన్ని పెంచి

# మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

మొదటి పేజీ తరువాయి

**ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోడీ**

భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుంది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ. వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

మొదటి పేజీ తరువాయి

గత రెండు రోజుల నుంచి బంగారం ధరలు పెరుగుతూ పోతున్నాయి. వరుసగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. శ్రావణమాసం కావడంతో ధరలు పెరగడంపై మహిళలు పెదవి విరుస్తున్నారు. బుధవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 1,040 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 950 రూపాయలు..18 క్యారెట్ల బంగారంపై 770 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 11 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,54,860 రూపాయల వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర 1,41,950 రూపాయల వద్ద.. 18 క్యారెట్ల బంగారం ధర 1,16,140 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

# పార్లమెంట్‌లో చర్చకు సిద్ధం..

మొదటి పేజీ తరువాయి

పార్లమెంటు కార్యకలాపాలకు పదేపదే అడ్డంకులు ఏర్పడుతున్న నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ప్రతిష్టంభనకు తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని అంశాలపై చర్చించేందుకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. అయితే సభలో చర్చ జరగాలా? ఆందోళన కొనసాగాలా? అనేది ప్రతిపక్షమే నిర్ణయించుకోవాలన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

అధికార, ప్రతిపక్షాలపోటాపోటీ

చర్చకు సిద్ధంగా ఉన్న ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కు లేఖ రాయాలని సూచించారు. అలా చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు చర్చ ప్రారంభించవచ్చని.. రాత్రి వరకు చర్చ కొనసాగించేందుకు తాను సిద్ధమన్నారు. అవసరమైతే గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా చర్చను కొనసాగిద్దామని తెలిపారు. ప్రతిపక్షం అడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం ఇస్తానని షా చెప్పారు. పార్లమెంటులో "కనిపించడం లేదు", "పారిపోయారు" వంటి పదాలు ఉపయోగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జి ఘటనపై చర్చకు రావాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ(ఃµష్ట్రబశ్రీ +ఃµఅస్త్రµ)ని ఉద్దేశించి సవాల్ చేశారు.

# సాంకేతిక సమస్య..

## నీట్ పీజీ అభ్యర్థులకు తప్పుడు మెసేజ్

మొదటి పేజీ తరువాయి

నీట్ పీజీ 2026 (చీజుజు-ూ+ 2026) ప్రవేశ పరీక్షకు హాజరయ్యే కొందరు అభ్యర్థులకు సెంటర్ వివరాలు తప్పుగా వెళ్లాయి. సాంకేతిక సమస్య కారణంగా ఈ పొరపాటు జరిగినట్లు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (చీదీజుమీ) బుధవారం స్పష్టం చేసింది. సరైన సెంటర్ వివరాలతో అభ్యర్థులకు మళ్లీ ఎస్ఎంఎస్, ఈ మెయిళ్లు పంపినట్లు పేర్కొంది. అభ్యర్థులకు కేటాయించిన పరీక్ష సెంటర్లను ఎన్‌బీఈఎంఎస్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు బోర్డు తెలిపింది. గతంలో వచ్చిన ఎస్ఎంఎస్‌ను పరిగణనలోకి తీసుకోకుండా అధికారిక పోర్టల్‌లో వివరాలను సరిచూసుకోవాలని స్పష్టం చేసింది. నకిలీ వెబ్‌సైట్లు, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని సూచించింది. వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 30న పరీక్ష నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

**మార్పులకు ఆగస్టు 15 వరకు అవకాశం..**

నీట్ పీజీ 2026 దరఖాస్తుల్లో ఫొటో, సంతకం, వేలి ముద్ర నిబంధనలకు అనుగుణంగా లేని అభ్యర్థులకు ఎన్‌బీఈఎంఎస్ (చీదీజుమీ) చివరి అవకాశం ఇచ్చింది. ఆగస్టు 15 రాత్రి 11.55 గంటల వరకు ఎడిట్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపింది. ఈ గడువులోగా తప్పులను సరిచేయకపోతే దరఖాస్తును తిరస్కరించే అవకాశం ఉందని బోర్డు స్పష్టం చేసింది. అభ్యర్థులు ఎన్‌బీఈఎంఎస్ అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలతో లాగిన్ అయి.. అప్‌లోడ్ చేసిన ఫొటో, సంతకం, బొటనవేలి ముద్ర ఆమోదం పొందాయో లేదో చూసుకోవాలని పేర్కొంది. నిబంధనలకు సరిపోని వాటిని గడువులోగా సరిచేయాలని తెలిపింది. పరీక్షతో పాటు కౌన్సెలింగ్, ప్రవేశ ప్రక్రియ పూర్తయ్యే వరకు దరఖాస్తులో ఇచ్చిన ఈమెయిల్, మొబైల్ నంబర్‌ను అందుబాటులో ఉంచుకోవాలని బోర్డు సూచించింది. ముఖ్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు వాటి ద్వారా పంపే అవకాశం ఉన్నందున అభ్యర్థులు తరచూ పరిశీలించుకోవాలని పేర్కొంది.

# కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్లు ఎక్కడివో చెప్పాలి: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటి పేజీ తరువాయి

ఐదు ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పిన శ్రీధర్‌బాబు.. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దని కేటీఆర్‌కు మంత్రి సూచించారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్తలను భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు.

# ట్రంప్ ముందు మోకరిల్లిన మోడీని సాగనంపుదాం.

- దేశ సార్వభౌమాధికారం కాపాడుటకై ఉద్యమిద్దాం.
- అమెరికా సామ్రాజ్యవాద ఏజెంట్ నరేంద్ర మోడీ.
- జెన్ జీ ల స్ఫూర్తితో ఇదే అదునుగా కదం తొక్కుతూ బిజెపిని నిలువరిద్దాం.
- ఈటీ నరసింహా పిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి.

**హైదరాబాద్ ఆగస్టు 12 జన తెలంగాణ**

కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఖైరతాబాద్ నియోజకవర్గంలో జూబ్లీహిల్స్ డివిజన్ లో సిపిఐ పాదయాత్ర ప్రారంభమైంది. మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఖైరతాబాద్ నియోజకవర్గ కార్యదర్శి మామిడి చెట్ల వెంకటస్వామి అధ్యక్షతన మీటింగ్ జరిగింది. ఫిలింనగర్ మీదుగా గురుబ్రహ్మ నగర్ వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈటి నరసింహ మాట్లాడుతూ 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ ప్రధానమంత్రి కూడా భారత దేశ సార్వభౌమాధికారాన్ని ఇతర దేశాల ముందు తాకట్టు పెట్టి ప్రజలను అవమానపరచలేదు. నేడు ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ పూర్తిగా అమెరికా సామ్రాజ్యవాదం కనులలో దేశంలో పరిపాలన కొనసాగిస్తున్నాడు. నిరంతరం పాకిస్తాన్ ఇండియా మధ్యల తీవ్రమైన విభేదాలు సృష్టిస్తూ యుద్ధాలకు కారణమవుతున్న అమెరికా పట్ల జాగృతి తో ఉండాల్సిన ప్రభుత్వం ట్రంప్ సర్కార్ కు గులాం గిరి గా మారిపోయిందనీ ఆరోపించారు పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు అత్యంత దారుణంగా కాల్చి చంపిన సంఘటన తర్వాత దేశవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర ఆందోళన ఆగ్రహం వ్యక్తం అయింది. పాకిస్తాన్ పై యుద్ధాన్ని ప్రారంభిస్తున్నామని ఆపరేషన్ సింధూరం ప్రకటించి రాత్రికి రాత్రే ట్రంప్ ఫోన్ చేయడం మూలంగా యుద్ధాన్ని నిలిపివేయడం జరిగిందనీ గుర్తు చేశారు మన దేశ పాలకులు ఏ దేశంతో ఎలా వ్యవహరించాలో మనకు విదేశాంగ విధానం ఉన్నది. కానీ వీటిని తుంగలో తొక్కుతూ అమెరికా ఏం చెప్పితే అది చేస్తూ దేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీశారూ. నేడు దేశ విదేశాంగ విధానం పూర్తిస్థాయిలో వైఫల్యం చెందిందన్నారు రష్యా తో తక్కువ ధరకు మనం ఆయిల్ కొనుగోలు చేస్తూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్నాము. ట్రంపు మోడీని బెదిరిస్తూ రష్యా తో ఎలాంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవద్దని ఒకవేళ చేసుకుంటే పెద్ద ఎత్తున టారిఫ్ విధిస్తామని బెదిరిస్తున్న సందర్భంలో ధైర్యంగా మా దేశ పాలన వ్యవహారంలో మీ జోక్యం ఏమిటి అని ప్రశ్నించకుండా నిస్సిగ్గుగా వారి బెదిరింపులకు లొంగిపోవడం అత్యంత విషాదకరం. అని పేర్కొన్నారు కేవలం తన మిత్రుడు ఆదానికోసం ఆయన మీద అమెరికాలో మోపబడిన కేసుల నుండి తప్పించడం కోసం మాత్రమే నరేంద్ర మోడీ సర్కార్ పనిచేస్తున్నది. వేలకోట్ల రూపాయలు దోపిడీ చేసుకోవడానికి దేశంలో ఉన్న చట్టాలను మార్చడం, విదేశాల అధ్యక్షులు ప్రధాన మంత్రులతో ఆదానికి వ్యాపార, ప్రాజెక్టులు ఇవ్వాలని మోడి లాబింగ్ చేయడం అత్యంత దిగజారుడు చర్య. అని మండిపడ్డారు అనేక సంవత్సరాలుగా భారతదేశం పాలస్తీనా కు సంఘీభావం ప్రకటిస్తూ వస్తున్నది. కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ దేశ అధిపతి నేతన్యహు ప్రభుత్వానికి మద్దతుగా నిలవటం చారిత్రక తప్పిదం. అన్యాయంగా అక్రమంగా పాలస్తీనా దేశాన్ని కబ్జా పెట్టాలనుకుంటున్న జాత్యహంకార పాలకుల కొమ్ము కాయడం ఈ దేశ ప్రజలు బిజెపి నీ క్షమించరనీ ఇప్పటికే దేశవ్యాప్తంగా 12 ఏళ్ల కాలంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం విద్యార్థులు నిరుద్యోగులు మహిళలు రైతులు కూలీలు దళిత , ఆదివాసి , మైనారిటీలు పోరాటాలు కొనసాగిస్తున్నారనీ తెలిపారు ఈ మధ్యకాలంలో జెన్ జీ విద్యార్థుల సమరశీల పోరాటాలు నరేంద్ర మోడీ పతనానికి బాటలు వేశారు. ఈ సందర్భంగా ఇదే అదునుగా దేశంలో ఉన్నటువంటి సబ్బండ వర్గ ప్రజలు బిజెపి వైఫల్యాలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 రామ్ లీలా మైదానంలో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా తమ నిరసన గళాన్ని వినిపిద్దాం. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇది పాదయాత్రలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎన్. నరసింహ, సునీత,కొమురెల్లి బాబు కళ్యాణ్, భగత్ సింగ్, భీమేష్,బాలరాజు,తిరుపతి, చంద్రకళ, జి.నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం ఉన్నందున ఈసారి తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉంది

- జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు ఎంత నీరు వస్తున్నాయి, ఎంత వదులుతున్నామనే విషయాలని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది : మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్ ఆగస్టు 12 జన తెలంగాణ**



ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులను ఆరుతడి పంటలకే వెళ్లే విధంగా ప్రోత్సహించాలని రాష్ట్ర క్రీడా,పాడిపరిశ్రమాభివృద్ధి,పశు సంవర్ధక,మత్స్య,యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. బుధవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి , జూపల్లి కృష్ణారావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు సాగు నీరు అందించేందుకు గల అవకాశాలపై ఉమ్మడి జిల్లాల శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు. ఎల్ నినో కారణంగా కరువు పరిస్థితులు, ఉమ్మడి జిల్లా పరిధిలోని జూరాల, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, ఆర్డీఎస్, కే ఎల్ ఐ, బీమా తదితర ప్రాజెక్టుల్లో ప్రస్తుత నీటిమట్టం రాబోయే రోజుల్లో సాగు, తాగు అవసరాలకు సంబంధించి నీటి నిల్వలపై నీటిపారుదల శాఖ, వ్యవసాయ అధికారులతో కలిసి మంత్రులు చర్చించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో రైతులకు సాగునీటి విడుదలకు సంబంధించిన సాధ్యసాధ్యాల పైన కూడా చర్చించి పలు సూచనలు చేశారు. నీటిపారుదల శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం ఎగువన ఉన్న ప్రాంతాల్లో వర్షాలు కురిసిన నేపథ్యంలో అక్కడి నుంచి వరద రావడం వల్ల ప్రస్తుతానికి మన వద్ద ఉన్న ప్రాజెక్టులు నింపుకోవడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎగువ ప్రాంతాల నుంచి అనగా ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల జరిగితేనే మనం రైతులకు నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని వివరించారు. అక్కడి నుంచి నీటి ప్రవాహం రాకపోతే సాగు కోసం నీరు విడుదల చేయడానికి అవకాశం ఉండదని తెలిపారు. ప్రస్తుతానికి ఆయా ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల ఆపివేయడం జరిగిందని తెలిపారు..ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు ఎంత నీరు వస్తున్నాయి, ఎంత వదులుతున్నామనే విషయాలని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. అధికారులు జవాబుదారీతనంతో ప్రజలకు అన్ని వివరాలను, వాస్తవాలను తెలియజేయాలని సూచించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొనడం కరువు పరిస్థితులు ఉన్న నేపథ్యంలో రైతులకు మనం ఏమి ఇవ్వగలము అదే చెప్పాలని వివరించారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారు ఆరుతడి పంటలు వేసుకునేలా ప్రోత్సాహం కల్పించాలన్నారు. నీటికి సంబంధించి ప్రస్తుతం ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో వరి పంటకు పోకుండా వారికి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఎగువ ప్రాంతాల నుంచి నీటి ప్రవాహం వచ్చినప్పుడు రైతులకు తగినంత సాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని, ఒకవేళ ఇన్ఫ్లో తగ్గిపోతే ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో రైతులకు నీళ్లు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఆరుతడి పంటలు వేసుకునే విధంగా పూర్తిస్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని ఆదేశించారు. జూరాల ప్రాజెక్టు సామర్థ్యం 9 టీఎంసీలు కాగా, గతంలో రీజెనరేటెడ్ నీటి సౌకర్యం ఏ విధంగా ఉండేది, ఇప్పుడు ఏ విధంగా ఉందనే విషయాన్ని ఆరా తీసి దానిపై పూర్తి డేటాను వీలైనంత త్వరగా సమర్పించాలని ఆదేశించారు. రైతులకు మినుము, వేరుశనగ, ఆయిల్ పామ్ పంటలపై పూర్తి స్థాయిలో ప్రచారం కల్పించి, అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు మేఘా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజేష్ రెడ్డి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, వంశీ కృష్ణ, విజయుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మాజీ చైర్మన్ శివసేనారెడ్డి, మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త, నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక, గద్వాల జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ హిమంత కేశవ్ పాటిల్, ఉమ్మడి జిల్లా వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖల ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కార్పొరేషన్ నిధులు పక్కదారి..

- లగచర్ల గిరిజనులకు బేడీలు
- గత ప్రభుత్వం తండాలను జీపీలు చేస్తే.. ఈ ప్రభుత్వం భూములు గుంజుకుంటోంది.టిక్కీ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి: మాజీ మంత్రి హరీశ్ రావు
- ఎస్టీల భూములు గుంజుకుని ముఖ్యమంత్రి సోదరులకు కట్టబెడుతున్నారు
- ఎస్టీ కార్పొరేషన్‌కు మూడేళ్లలో రూపాయి నిధులు విడుదల కాలేదు
- జాబ్ సీకర్స్ గా కాదు, జాబ్ క్రియేటర్స్ గా గిరిజన యువత ఎదగాలి
- గిరిజన యువతకు మార్గదర్శిగా టిక్కీ చేస్తున్న కృషి అభినందనీయం
- సిద్దిపేటలో ు×జజ× జిల్లా చాప్టర్ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్ ఆగస్టు 12 జన తెలంగాణ**

సిద్దిపేటలో ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ు×జజ× ఆధ్వర్యంలో జరిగిన గిరిజన పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు, సిద్దిపేట చాప్టర్ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉద్యోగాలు వెతుక్కునే స్థాయి నుంచి.. పది మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా గిరిజన యువతను మార్చాలనే గొప్ప లక్ష్యంతో 'టిక్కీ' పని చేస్తోందని ఆయన అభినందించారు. గిరిజన బిడ్డలు సబ్సిడీలను ఎలా అందుకోవాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ఎలా వినియోగించుకోవాలో టిక్కీ ప్రతినిధులు ఒక మార్గదర్శిగా ఉంటూ దిశానిర్దేశం చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ...గిరిజన యువత వ్యాపార రంగంలో ఎదగడానికి ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ చాలా ముఖ్యం. కష్టపడితే ఎవరైనా విజయాలు సాధించవచ్చు. అని పేర్కొన్నారు నిజామాబాద్ జిల్లా గవర్నమెంట్ స్కూల్ లో చదివిన రమేష్ నాయక్ అనే గిరిజన బిడ్డ లండన్ లో 16 హోటళ్లు స్థాపించి గొప్ప వ్యాపారవేత్తగా ఎదిగాడనీ తెలిపారు బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీ ప్రైడ్ ద్వారా సహకారం అందుకున్న సురేష్ నాయక్ అనే మరో గిరిజన బిడ్డ హైదరాబాద్ లో హార్లిక్స్ బర్త్ డే కేకులు తయారుచేస్తూ పెద్ద కంపెనీలతో పోటీపడుతున్నాడు. ఇలాంటి స్ఫూర్తిదాయక కథల నుంచి యువత నేర్చుకోవాలి. ఒకప్పుడు కేసీఆర్ గారి నాయకత్వంలో గిరిజన అభివృద్ధి కోసం వందల కోట్ల సబ్సిడీలు ఇస్తూ యువతను పారిశ్రామికవేత్తలుగా తయారు చేశాం. అని గుర్తు చేశారు దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారి గిరిజన మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే. ఎన్నో గురుకులాలు నిర్మించి నాణ్యమైన విద్యను అందించాం. తెలంగాణ ఏర్పడ్డాక గిరిజనులకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచాం. అని దీనివల్ల ఎంతో మంది గిరిజన బిడ్డలు నేడు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారు. రాష్ట్రంలోని 3,300 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, గిరిజన బిడ్డలను సర్పంచులుగా చేసి వాళ్లకు రాజ్యాధికారాన్ని అందించాం. అని అన్నారు జనాభా ప్రాతిపదికన కేటాయించిన నిధులు ఆ సంవత్సరం ఖర్చు కాకపోతే, అవి ల్యాప్స్ కాకుండా మరుసటి ఏడాదికి క్యారీ ఫార్వర్డ్ అయ్యేలా ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని తెచ్చి పక్కాగా అమలు చేశాం. 6 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులను రైతులుగా మార్చాం. అని పేర్కొన్నారు కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు తీవ్ర ద్రోహం చేస్తోంది. మేనిఫెస్టోలో ఎన్నో చెప్పారు.. పదో తరగతి పాస్ అయితే రూ.10 వేలు, పీజీ చేస్తే రూ.2 లక్షలు అన్నారు.. కానీ ఏ ఒక్కటి అమలు కాలేదు.మొన్న అసెంబ్లీలో మేం ప్రశ్నిస్తే.. ఎస్టీ కార్పొరేషన్ కు రూ.2,730 కోట్లు కేటాయించామని ప్రభుత్వం చెప్పిందన్నారు కానీ ఖర్చు పెట్టింది కేవలం రూ.70 కోట్లు మాత్రమే. ఆ డబ్బులు కరెంట్ బిల్లులకు, ఫ్యాన్లకు, కార్లకు సరిపోయాయి. ఒక్క గిరిజన బిడ్డకు కూడా ఉపాధి కల్పించలేదు.ఎస్సీ, ఎస్టీ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. ఇవాళ లక్ష ఎకరాల అసైన్డ్ భూములను గుంజుకుని పేదలను రోడ్డున పడేశారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు లగచర్లలో భూములు ఇవ్వబోమని అడిగిన పాపానికి లంబాడీ బిడ్డలను జైల్లో పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు. గిరిజనుల భూములను లాక్కుని ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డికి, అల్లుడు సత్యకు కట్టబెట్టుకుంటున్నారనీ మండిపడ్డారు ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులు బడ్జెట్ లో పెడుతున్నారు కానీ, ఖర్చు మాత్రం సగం కూడా కావడం లేదు. యువతకు జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారు కానీ ఎక్కడా ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవు.యువతకు అన్యాయం జరుగుతున్న ఈ పరిస్థితుల్లో టిక్కీ (ు×జజ×) లాంటి సంస్థలు కేవలం సహకారం అందించడమే కాకుండా, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ఒక ప్రెజర్ గ్రూప్ గా కూడా పనిచేయాలనీ తెలిపారు పెండింగ్ లో ఉన్న సబ్సిడీలను రాబట్టడానికి కృషి చేయాలి. అసెంబ్లీలో ప్రధానప్రతిపక్షంగా మేం గిరిజనుల పక్షాన పోరాడుతాం. అని సిద్దిపేట జిల్లాలోని ఎస్టీ యువతీ యువకులు టిక్కీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. ఇందులో సభ్యులుగా చేరి, నైపుణ్యాలు పెంచుకుని గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు

# బీసీ మహిళలకు ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

- ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకానికి ప్రభుత్వం శ్రీకారం
- నేడు ఆగస్టు 13 గురువారం సచివాలయంలో బీసీ మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ । ఆగస్టు 12, జన తెలంగాణ**



బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారికి స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు మహిళలు ఆర్థిక వృద్ధి సాధించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కుట్టు వృత్తిపై ఆసక్తి, నైపుణ్యం ఉన్న పేద, నిరుద్యోగ బీసీ మహిళలకు 100 శాతం ప్రభుత్వ సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్లను అందించే పథకాన్ని ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుంది.రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లను బీసీ మహిళలకు అందించనున్నారు. లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా పూర్తిగా ప్రభుత్వ సబ్సిడీతో కుట్టు మిషన్లను అందజేయడం ఈ పథకం ప్రత్యేకత. అని తెలిపారు ఆగస్టు 13, 2026 గురువారం మధ్యాహ్నం 12:00 గంటలకు హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని జీ-29లో ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు.కుట్టు వృత్తిపై నైపుణ్యం ఉన్న మహిళలకు ఆధునిక ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించడం ద్వారా ఇంటి వద్దనే స్వయం ఉపాధి పొందే అవకాశం కల్పించడంతో పాటు, వారి ఆదాయాన్ని పెంచి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆదాయాన్ని ఆర్జించే స్వయం ఉపాధి మహిళలుగా, భవిష్యత్ మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. అన్నారు పథకం విధి విధానాలు, కేటాయించిన బడ్జెట్, లబ్ధిదారుల ఎంపిక, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియ తదితర పూర్తి వివరాలను మంత్రి పొన్నం ప్రభాకర్ రేపు నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమంలో వెల్లడించనున్నారు.ఈ కార్యక్రమంలో బీసీ మంత్రులు, బీసీ ఎంపీలు, బీసీ ఎమ్మెల్యేలు, బీసీ ఎమ్మెల్సీలు, బీసీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొననున్నారు.బీసీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించి, వారి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తూ, మహిళలను ఆర్థికంగా శక్తివంతం చేసే దిశగా ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకం కీలక ముందడుగుగా నిలవనుందన్నారు మంత్రి శ్రీధర్ బాబు..కేసీఆర్ ఫాం హౌస్ లొ పండిన వరి కి వచ్చిన ధర...తెలంగాణ రైతులకు కూడా చెప్పండనీ అసత్యాలతో కేటీఆర్ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నాయి.మేము కోటిన్నర కు ఇచ్చిన భూమి ని...బిఆర్ఎస్ ప్రభుత్వం 90 లక్షల కే ఇచ్చిందనీ గుర్తు చేశారు నిబంధనల మేరకే భూ కేటాయింపు లు జరిగాయి.5 ఎకరాల భూమి ని 7.5 కోట్ల కు ఇచ్చాం..కేటీఆర్ 200 కోట్లు ఎక్కడివో చెప్పాలన్నారు హిల్ట్ పాలసీ వల్ల హైదరాబాద్ ప్రజలకు మేలు జరుగుతుంది.పారిశ్రామిక వేత్తలను భయపెట్టడం కేటీఆర్ కు మంచిది కాదనీ

**తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరైంది కాదు.**

మాపైన ఉన్న కోపాన్ని తెలంగాణ ప్రజల పై చూపకండి. అని పేర్కొన్నారు బిఆర్ఎస్ గోబెల్స్ ప్రచారం తొ ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ ని ఓడించారు.అభివృద్ధి విషయంలో అన్ని ప్రభుత్వాలు కొనసాగించాయి...మేము కొనసాగిస్తున్నాం. అని నీటి వాటాల్లో తెలంగాణ కు బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందన్నారు మా వాట విషయం లొ రాజీపడం.+=వీదీ మీటింగ్ కు అటెండ్ అవుతాం...బలంగా కొట్లాడుతాం.. అని తెలిపారు

# సాహెబ్‌నగర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్య పెంపు

**12 వేల మంది వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు**



**హైదరాబాద్ ఆగస్టు 12, జన తెలంగాణ**

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో టీజీఎస్పీడీసీఎల్ సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని 33/11 కేవీ సాహెబ్‌నగర్ సబ్‌స్టేషన్‌లో ఉన్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (ౡ=-1) సామర్థ్యాన్ని 8 ఎంవీఏ నుండి 12.5 ఎంవీఏకు పెంచి విజయవంతంగా ఛార్జింగ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

ఈ పనులను సరూర్‌నగర్ సర్కిల్ ఎస్‌ఈ (ఆపరేషన్) సమక్షంలో డీఈ (ఆపరేషన్), డీఈ (లైన్స్), డీఈ (టీఆర్‌ఈ), ఏడీఈలు, ప్రొటెక్షన్ వింగ్, లైన్స్ వింగ్ మరియు ఆపరేషన్ వింగ్ సిబ్బంది పర్యవేక్షించారు. నూతనంగా ఏర్పాటు చేసిన 12.5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం ఉదయం విజయవంతంగా ఛార్జ్ చేశారు.ఈ సామర్థ్య పెంపుతో విదేహి నగర్, సచివాలయ నగర్, హిల్ కాలనీ, హరిహరపురం తదితర ప్రాంతాల్లోని సుమారు 12,000 విద్యుత్ వినియోగదారులకు మెరుగైన వోల్టేజ్‌తో పాటు మరింత విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా తీర్చడంలో ఈ అప్‌గ్రేడేషన్ కీలకంగా ఉపయోగపడనుంది.అంతకుముందు, మోడల్ సబ్‌స్టేషన్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సాహెబ్‌నగర్ సబ్‌స్టేషన్‌ను సరోర్‌నగర్ సర్కిల్ ఎస్‌ఈ, డీఈ (ఆపరేషన్), డీఈ (లైన్స్), డీఈ (ప్రొటెక్షన్), ఏడీఈలు మరియు ఇతర విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సబ్‌స్టేషన్‌లో చేపట్టిన ఆధునికీకరణ పనులు, భద్రతా ప్రమాణాలు, నిర్వహణ చర్యలు వినియోగదారులకు అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతం ద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీజీఎస్పీడీసీఎల్ నిరంతరం కృషి చేస్తోందని అధికారులు తెలిపారు.



# సినిమాల్లో అవకాశాలు రావని భయపడ్డా: సమంత

నటి సమంత 'మా ఇంటి బంగారం'తో విజయాన్ని సొంతం చేసుకున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. యాక్షన్ సినిమాల్లో నటించడం అంత సులభమైన విషయం కాదన్నారు. సొంతంగా సినిమాలు నిర్మించడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిర్మాణ రంగం తనకిచ్చిన సృజనాత్మక స్వేచ్ఛ.. నటన ఇవ్వలేదని తెలిపారు."మయోసైటిస్ వచ్చిందని తెలిసినప్పుడు ఓ ఆలోచన నన్ను కలవరపెట్టింది. ఇక సినిమాలోకి తీసుకోవడానికి నిర్మాతలు ఆలోచిస్తారేమోనని భయపడ్డాను. కానీ, ఇప్పుడు నేనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి సినిమాలు నిర్మిస్తున్నాను. వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాను. చిత్ర పరిశ్రమలో కొనసాగుతూనే కెమెరా ముందు కాకుండా వెనక కూడా నాకు నచ్చిన పనులు చేస్తున్నాను" అని అన్నారు. యాక్షన్ పాత్రల గురించి సమంత మాట్లాడుతూ, 'ది ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ బన్నీ సిరీస్‌లలో నేను చేసిన యాక్షన్ సీన్లకు మంచి స్పందన రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అమ్మాయిలు యాక్షన్ సన్నివేశాలు చేస్తే ప్రేక్షకులు అంత సులభంగా అంగీకరించరు. ఆ ధోరణిని తీసివేయాలనుకుంటున్నా. హీరోయిన్స్ కూడా అన్ని చేయగలరని నిరూపించాలని అనుకుంటున్నా. సినిమాలో దెబ్బలు తింటూ, ఫైట్స్ చేయడం నాకెంతో ఉత్సాహాన్నిస్తుంది" అని పేర్కొన్నారు.




# మీర్జాపూర్ మూవీ ట్రైలర్ రిలీజ్..

యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఓటీటీలో పాపులారిటీ సొంతం చేసుకున్న 'మీర్జాపూర్' . ఇప్పుడు సినిమాగా రానున్న విషయం తెలిసిందే. 'మీర్జాపూర్ ది మూవీ' పేరుతో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా నిర్మాత ఫర్హాన్ అక్తర్ మాట్లాడుతూ.. ప్రేక్షకుల నుంచి వచ్చిన ఆదరణ వల్లే దీన్ని సినిమాగా రూపొందించాలనే ఆలోచన వచ్చినట్లు స్పష్టం చేశారు. "2018లో మొదటి సీజన్ విడుదలైనప్పటి నుంచే ప్రేక్షకులు దీనికి ఎంతో మద్దతుగా నిలిచారు. అమెజాన్ ప్రైమ్ దీనిని ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్ళింది. నేను ఎక్కడికి వెళ్లినా 'మీర్జాపూర్' కొత్త సీజన్ ఎప్పుడు వస్తుందని అందరూ నన్ను అడిగేవారు. సినిమా ప్రకటన వచ్చిన తర్వాత కూడా విడుదల తేదీ గురించి ఆరా తీశారు. నిజానికి అభిమానుల కోరిక మేరకే ఈ సినిమాను తీసుకొస్తున్నాం. పాత తారాగణంతో పాటు కొత్త నటీనటులతో కలిసి దీనిని రూపొందించినందుకు చాలా సంతోషంగా ఉంది" అని తెలిపారు.

# అందమైన జ్ఞాపకాల్ని అందించే చిత్రమిది: సూర్య




"విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా అందరికీ అందమైన జ్ఞాపకాల్ని అందిస్తుంది" అన్నారు కథానాయకుడు సూర్య. ఆయన.. మమితా బైజు జంటగా నటించిన ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. రాధిక శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా ఈ నెల 14న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు కేఎల్ నారాయణ, వై.రవిశంకర్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హీరో సూర్య మాట్లాడుతూ.. "తెలుగు ప్రేక్షకులతో 28ఏళ్ల అనుబంధం నాది. మీ వల్లే నేనిక్కడున్నా.. నా అగరం ఫౌండేషన్ ఉంది. దర్శకుడు వెంకీ, నిర్మాత వంశీ వల్లే ఇంత అందమైన చిత్రం సాధ్యమైంది. కచ్చితంగా ఇది అందరికీ నచ్చుతుంది. దీనితో ప్రతిఒక్కరూ ప్రేమలో పడతారు. త్రివిక్రమ్ ఆశీర్వాదంతో ఈ సినిమా మొదలైంది. ఇది క్లాప్ కొట్టిన రోజు నుంచి ఇప్పటిదాకా దీనికి ఆయనెంతో అండగా నిలిచారు. ఇది నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. దీనికోసం వెంకీతో పాటు చిత్ర బృందమంతా ఎంతో కష్టపడింది. ఒకప్పుడు 'గజిని'లో సంజయ్ రామస్వామిగా నన్ను మీరెంతో ఇష్టపడ్డారు.. ప్రేమించారు. ఇప్పుడు మళ్లీ సంజయ్ విశ్వనాథ్‌గా మీ ముందుకొస్తున్నా. అప్పటి ఆ ఎనర్జీని.. మ్యాజిక్‌ని ఈ సినిమాతో మళ్లీ పునరావృతం చేయాలని మా దర్శక నిర్మాతలు ప్రయత్నించారు" అన్నారు."ఈ చిత్రం ప్రతిఒక్కరికీ ఓ సంతృప్తినిస్తుంది. ఇది కేవలం సూర్య అభిమానులకు మాత్రమే కాదు.. వాళ్ల కుటుంబాలకు కూడా. దీన్ని తెరపై చూస్తున్నంత సేపూ అందరి ముఖాలపై ఓ చిన్న చిరునవ్వు కనిపిస్తూనే ఉంటుంది" అన్నారు దర్శకుడు వెంకీ అట్లూరి. ఈ కార్యక్రమంలో మమితా బైజు, రాధిక, నాగవంశీ, విజయ్ బిన్ని, హైపర్ ఆది, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీకు అభిమానులు వద్దా.. జాన్వీకపూర్ పిటిషన్‌పై హైకోర్టు



దిల్లీ: నటి జాన్వీ కపూర్ తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం దాఖలు చేసిన పిటిషన్‌పై దిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో ఉన్న ఆమె ఫ్యాన్ క్లబ్‌లు, అభిమానుల పేజీలపై పూర్తిస్థాయిలో నిషేధం విధించేందుకు కోర్టు నిరాకరించింది. జాన్వీపై అభ్యంతరకర వ్యాఖ్యలు, విమర్శలతో పాటు, డీప్‌ఫేక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి అశ్లీల కంటెంట్ తయారు చేస్తున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వీటికి సంబంధించిన కొన్ని ఫ్యాన్ పేజీ లింక్‌లతో పాటు 4000 వెబ్‌సైట్ లింక్‌లను కూడా కోర్టుకు సమర్పించారు.దీనిపై దిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. విమర్శలు, ఆన్‌లైన్ దూషణలు ప్రజా జీవితంలో భాగమైపోయాయని పేర్కొంటూ .. ఆమెకు సంబంధించిన అన్ని అభిమాన సంఘాలపై నిషేధం విధించడానికి ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. "అశ్లీలత, తీవ్రమైన అభ్యంతరకర కంటెంట్ ఉంటే చర్యలు తీసుకోవచ్చు. కానీ అన్ని ఫ్యాన్ క్లబ్‌లను ఎలా మూసివేయగలం?" అని ప్రశ్నించింది. అన్ని ఫ్యాన్ పేజీలు తప్పుగా ప్రవర్తించడం లేదని, కొన్ని కేవలం అభిమానంతోనే క్రియేట్ చేసి ఉండొచ్చని కోర్టు అభిప్రాయపడింది. ఈ సందర్భంగా 'మీకు అభిమానులు వద్దా?' అని ప్రశ్నించిన కోర్టు.. ఫ్యాన్ పేజీలన్నింటినీ చట్టవిరుద్ధమైనవిగా పరిగణించలేమని స్పష్టం చేసింది.

# చర్చనీయాంశమైన పోస్టులు.. డిలీట్ చేసిన త్రిష!




కొన్ని రోజులుగా నటి త్రిష పేరు నిత్యం వార్తల్లో నిలుస్తోంది. ఇటీవల డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ కూడా పరోక్షంగా ఆమెపై కామెంట్స్ చేయడం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో త్రిష పంచుకున్న ఇన్‌స్టా పోస్టులు వైరల్‌గా మారాయి. అయితే.. కొన్ని గంటల్లోనే అవి కనిపించకుండా పోవడం గమనార్హం.ఎవరి పేరును ప్రస్తావించకుండా త్రిష తన ఇన్‌స్టా స్టోరీలో పోస్టులు పెట్టారు. తన అమ్మమ్మ 98వ పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన ఫొటోలతో పాటు ఆమె మూడు కొటేషన్స్‌ను షేర్ చేశారు. 'ఈ వయసులో ఇలాంటి నాటకీయత సిగ్గుచేటు. వెళ్లి కొంత డబ్బు సంపాదించి, ప్రశాంతతను కనుక్కోండి', 'ఒకప్పుడు మీరు ప్రార్థించిన జీవితం ఇప్పుడు మీకు లభించడం ఎంత అదృష్టమో' అని వరుస పోస్ట్‌లు పెట్టారు. అయితే ఇవి 24 గంటలు కూడా కాకముందే కనిపించకపోవడం గమనార్హం. దీంతో ఆమె డిలీట్ చేశారా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు ఇక మరోవైపు, త్రిషను ఎప్పుడు ఉప ముఖ్యమంత్రిని చేస్తారని అన్నాడీఎంకే మాజీ మంత్రి ఆర్బీ ఉదయకుమార్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఉదయకుమార్ వ్యాఖ్యలను ఖండిస్తూ మదురైవ్యాప్తంగా త్రిష వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు, అభిమానులు చెన్నైలో పోస్టర్లు అంటించారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775